1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 57 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 57 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Friday 27 February 2026 PAGES : 8 PRICE : 3/-

## రాయలసీమకు నిజమైన ద్రోహి జగనే

### మంత్రి నిమ్మల రామానాయుడు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఏపీ శాసనమండలిలో అధికార తెదేపా, ప్రతిపక్ష వైకాపా సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభ దద్దరిల్లింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం ఆపిందని.. ఆ ప్రాంతానికి సీఎం చంద్రబాబు అన్యాయం చేశారని వైకాపా సభ్యులు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడి ప్రాజెక్టును నిలిపివేశారని ఆ పార్టీ సభ్యులు ఇషాక్ బాషా, రామసుబ్బారెడ్డి ఆరోపించారు. ▶మిగతా 2లో


## తాగునీరు కలుషితమైతే ఉపేక్షించేది లేదు..

### ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

శ్రీకాకుళంలో డయేరియా కేసులు వెలుగు చూస్తున్న వేళ ఏపీ మున్సిపల్ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. తాగునీరు కలుషితమైతే కమిషనర్లను ఉపేక్షించేది లేదని హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కలుషితం కాని.. సురక్షిత నీరు అందించేలా ఎస్‌వోపీ జారీ చేసింది. అన్ని మున్సిపాలిటీల్లో తాగునీటి పైప్‌లైన్లు తనిఖీ చేయాలని ఆదేశాలిచ్చింది. డ్రైనేజీల్లో నీరు నిలవకుండా వెంటనే చర్యలు చేపట్టాలని పేర్కొంది.

# గంగా-కావేరి అనుసంధానం నా ప్రగాఢ ఆకాంక్ష



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా- కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు.

" ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు.

**ప్రాజెక్టుల పూర్తికి బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తున్నాం: చంద్రబాబు**

పోలవరం-నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదు. గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తాం. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది. అందుకు మేం అభ్యంతరం చెప్పలేదు. ఆ ప్రాజెక్టు వల్ల తెలుగు రాష్ట్రాలకు లాభం. పోలవరం డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే గుర్తించలేని పరిస్థితి గత పాలకులది. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## స్త్రీశక్తి పథకం కింద 47 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 26)**

స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం కింద మహిళలు ఇప్పటివరకు 47 కోట్ల ప్రయాణాలు చేశారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వివరించారు. ఈ పథకానికి ప్రభుత్వం రూ. 1,660 కోట్లు కేటాయించిందని వివరించారు. స్త్రీశక్తి పథకానికి 9,500 బస్సులను కేటాయించామన్నారు. అసెంబ్లీలో బుధవారం రవాణాశాఖకు గ్రాంట్ల విడుదలపై చర్చ అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగులకూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ సూచన మేరకు విద్యార్థులు హాల్‌టికెట్లు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా పరీక్షా కేంద్రాలకు వెళ్లే అవకాశం కల్పించామన్నారు. ఆటోడ్రైవర్‌సేవలో పథకం కింద వాహన మరమ్మతుల నిమిత్తం 2,90,699 మందికి రూ. 15వేల చొప్పున రూ. 436 కోట్ల ఆర్థికసాయం అందించామని, ▶మిగతా 2లో

## కల్తీ నెయ్యిపై చర్చకు వైకాపాకి భయమెందుకు? పయ్యావుల



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

కల్తీ నెయ్యి అంశంపై శాసనమండలిలో గందరగోళం నెలకొంది. చర్చకు ప్రతిపక్షానికి ముందుగా అవకాశం ఇస్తామని మండలి ఛైర్మన్ మోషేను రాజు అన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ వద్దంటారా అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "స్టేట్‌మెంట్ ఇస్తామని మేము ముందే చెప్పాం. లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంత సమయమైనా చర్చకు అనుమతించండి. అర్ధరాత్రి వరకు చర్చ కొనసాగించినా మాకు ఇబ్బంది లేదు. వినేందుకు కూడా ఓపిక లేనప్పుడు ప్రశ్నలు ఎందుకు అడగాలి. చర్చకు వైకాపా సభ్యులు ఎందుకు భయపడుతున్నారు" అని ప్రశ్నించారు. సభ్యుల నినాదాల మధ్యే సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేను రాజు ప్రకటించారు.

**వైకాపా సభ్యులకు చర్చపై ఆసక్తి లేదు: పయ్యావుల**

" వైకాపా సభ్యులకు చర్చపై ఎలాంటి ఆసక్తి లేదు. చర్చ చేపట్టాలని శాసనసభకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి వైకాపా సభ్యుల నోటీసుపై చర్చ చేపట్టింది. బీఏసీలో వైకాపా లేవనెత్తిన అంశాలపైనే చర్చ పెడతామని చెప్పాం. శాంతి భద్రతలు, వ్యవసాయం, నీటిపారుదల, తిరుమల లడ్డూపై చర్చకు సిద్ధమయ్యాం. ▶మిగతా 2లో

## కల్తీ నెయ్యి వ్యవహారంలో గజదొంగని కదా పట్టుకోవాల్సింది..?



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

'కల్తీ నెయ్యి వ్యవహారంలో చిల్లర దొంగలనే కాదు.. గజదొంగని కదా పట్టుకోవాల్సింది' అని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. తప్పు చేశారని తేలినవారిపై చర్యలు తీసుకుంటే అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. బుధవారం అసెంబ్లీలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. 'చిల్లర దొంగలందరికీ ఎందుకు.. ఇక మొత్తంగా కొట్టేద్దామని ఇప్పుడు కేజీ నెయ్యి ధరను రూ. 320 నుంచి రూ. 658కి పెంచేశారేమో' అని ఆరోపించారు. 'వైవీ సుబ్బారెడ్డి భార్య బైబిల్ పట్టుకున్నారంటూ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడడం చూస్తుంటే ప్రపంచం ఎటు పోతోందో అనిపిస్తోంది. విజయమ్మ తన చేతిలోని బైబిల్‌ను పట్టుకోవాలని ఇస్తే వైవీ సుబ్బారెడ్డి భార్య పట్టుకుని తర్వాత ఆమెకు తిరిగిచ్చేశారు. అది చూపించి అదిగో ఆమె బైబిల్ పట్టుకున్నారని సీఎం మాట్లాడటం ఏమిటి? సుబ్బారెడ్డి భార్య పెద్ద భక్తురాలు. ▶మిగతా 2లో

## కూటమి ప్రభుత్వంలో దేవాలయాలకు 150 శాతం పెరిగిన భక్తుల రద్దీ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాలకు వచ్చే భక్తులు 150% పెరిగారని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. వైకాపా హయాంలో భక్తులకు గౌరవమే దక్కలేదని, అమర్యాదగా ప్రవర్తించారని.. దీంతో దేవాలయాలకు వెళ్లేవారి సంఖ్య కూడా తగ్గిపోయిందని విమర్శించారు. 'గత ప్రభుత్వంలో తగాదాలు, కొట్లాటలు చూశాం..కానీ భగవంతుడితో కూడా కొట్లాడే పరిస్థితి ఉంది. రామతీర్థం ఆలయంతో దేవాలయాల విధ్వంసం ప్రారంభించారు' అని ఆయన ధ్వజమెత్తారు. అసెంబ్లీలో బుధవారం ఆయన దేవాదాయశాఖకు ▶మిగతా 2లో

## 102కు చేరిన అతిసార బాధితులు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ప్రబలిన అతిసారం కేసులు 102కి చేరాయి. మంగళవారంతో పోల్చితే వ్యాధి ఉద్ధృతి తగ్గుముఖం పట్టింది. పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులు శ్రీకాకుళం నగరంలోని సర్వజనాసుపత్రి, కిమ్స్, జెమ్స్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యాధికారులు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర చర్యలను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేకంగా నియమించిన 50 బృందాలు 24 గంటలు అందుబాటులో ఉండి వ్యాధి ▶మిగతా 2లో



## ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**

ప్రజారోగ్యానికి అగ్రప్రాధాన్యం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి పలువురు మరణించడం, శ్రీకాకుళంలో డయేరియా ప్రబలడం వంటి ఘటనలు పునరావృతం కాకుండా కీలక శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ రెండు ఘటనలపై వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల యంత్రాంగంతో బుధవారం సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం జెమ్స్‌లో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్యం విషమంగా ఉండడంతో వారికి అందిస్తున్న వైద్యసేవలపై ఆరాతీశారు. 'శ్రీకాకుళం ఘటనలో 76 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరు మినహా మిగిలిన అందరి ఆరోగ్యం నిలకడగా ఉంది. ▶మిగతా 2లో

## చిన్నారి పునర్విక చికిత్స బాధ్యత నాదే

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 26)**



అరుదైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన చిన్నారి పునర్విక చికిత్స బాధ్యత తాను తీసుకుంటానని... అందుకు అవసరమైన రూ. 6 కోట్లు సమకూరుస్తానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. పునర్విక ప్రాణాలు కాపాడే ఇంజెక్షన్ ధర రూ. 16 కోట్లు కాగా, ఇప్పటికే దాతలు ముందుకొచ్చి రూ. 10 కోట్లు సమకూర్చడం హర్షణీయమన్నారు. పాప ఆరోగ్యం కోసం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినవారు, ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. చిన్నారి పూర్తి ▶మిగతా 2లో

## అసెంబ్లీ క్రీడా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 26)**
అసెంబ్లీ క్రీడా మహోత్సవంలో ఆటవిడుపు కార్యక్రమాల్లో భాగంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పోటీలను వీక్షిస్తూ సందడి చేశారు. నిత్యం ప్రజా సమస్యలు, బిజీ షెడ్యూల్స్ మధ్య ఇలాంటి ఉల్లాసమైన కార్యక్రమాల్లో పాల్గొనటం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

## బ్లీచింగ్ స్ప్రే



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 26)**
మండలంలోని భీమవరం గ్రామపంచాయతీ పరిధిలో సెక్రెటరీ ఏ అంజయ్య ఆధ్వర్యంలో గురువారం శానిటేషన్‌లో భాగంగా అన్ని ఆవాస ప్రాంతాలలో బ్లీచింగ్ స్ప్రే చేయడం జరిగింది.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత





**(షణ్ముఖ వెలుగు, సియస్‌పురం, ఫిబ్రవరి 26)**
మండలంలో ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సియస్‌పురం మండలం బోయమాడుగుల పంచాయితీకి చెందిన కర్ణగుంట గురవమ్మకి, అయ్యలురివరిపల్లె గ్రామానికి చెందిన గంగిరెడ్డి రామచంద్రారెడ్డి కుమార్తె కల్పనకి, సియస్‌పురం మండల పార్టీ అధ్యక్షులు బోబ్బురి రమేష్ అధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వేంగయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలకొండయ్య, క్లస్టర్ ఇంఛార్జి కొండయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్‌బాషా, టౌన్ అధ్యక్షులు బత్తుల వేంకటాద్రి, యూనిట్ ఇంఛార్జి చావ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు రామకృష్ణంరాజు, రమణారెడ్డి, నాగ భూషణం, తోట శ్రీరాములు, కొత్త తిరుపతయ్య, పెద్దన్న నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## రాయలసీమకు నిజమైన ద్రోహి జగనే మంత్రి నిమ్మల రామానాయుడు

**అధికారంలో ఉన్నప్పుడు వైకాపా పట్టించుకోలేదు**
వైకాపా ఆరోపణలను మంత్రులు నిమ్మల రామానాయుడు , పయ్యావుల కేశవ్ తిప్పికొట్టారు. జగన్ సీఎంగా ఉండగానే ఆ ప్రాజెక్టును ఎన్జీటీ ఆపిందని.. జరిమానా కూడా విధించిందని నిమ్మల గుర్తుచేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ప్రాజెక్టు గురించి కనీసం పట్టించుకోలేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి నిజమైన ద్రోహి జగన్ అని.. ఆయన్ను నిలదీయకుండా తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమన్నారు. వైకాపా హయాంలోనే సీమలోని ప్రాజెక్టులన్నీ తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ఆ ప్రాంతానికి నీరిచ్చేందుకు ఒక్క ప్రాజెక్టునూ జగన్ చేపట్టలేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం సాగునీటి కోసం కాదు.. తాగునీటి కోసమని వైకాపా ప్రభుత్వం 2023 ఆగస్ట్ 18న జీవో నంబర్ 364 సహా అఫిడవిట్ ఇచ్చిన విషయాన్ని నిమ్మల సభ దృష్టికి తీసుకొచ్చారు.

**అప్పుడు హరీశ్‌రావు ఏం చెప్పారో తెలుసుకోండి..**
మంత్రి సమాధానంపై మండలి ప్రతిపక్ష నేత బొత్స సహా వైకాపా సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై ఎక్కడా సమాధానం ఇవ్వలేదంటూ నిరసన తెలిపారు. దీంతో సభను మండలి ఛైర్మన్ కాసేపు వాయిదా వేశారు. అనంతరం మళ్లీ సభ ప్రారంభయ్యాక గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుపై ప్రశ్నోత్తరాలు చేపట్టారు. అయితే రేవంత్ వ్యాఖ్యలపై మంత్రి సమాధానానికి వైకాపా సభ్యులు పట్టుబట్టారు. ఈక్రమంలో బొత్స సత్యనారాయణ, మంత్రుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. 2020లో ఎన్జీటీకి వెళ్లి రాయలసీమ ఎత్తిపోతలను తామే ఆపామని బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారని మంత్రి నిమ్మల అన్నారు. అప్పటి సీఎం జగన్‌తో తెలంగాణ సీఎం కేసీఆర్ మాట్లాడటంతో ప్రాజెక్టు ఆగిందని హరీశ్‌రావు స్పష్టం చేసిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మంత్రి సమాధానంపై బొత్స అసంతృప్తి వ్యక్తంచేయగా.. మంత్రి పయ్యావుల ఘాటుగా స్పందించారు. రాయలసీమ లిఫ్ట్ విషయంలో తప్పంతా వైకాపా ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆ ప్రాజెక్టును ఆపి తప్పు చేసిందెవరో ఆ పార్టీ సభ్యులు తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలను వైకాపా ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. సభలో గందరగోళం చెలరేగడంతో మండలి ఛైర్మన్ సభను కాసేపు వాయిదా వేశారు.

## స్త్రీశక్తి పథకం కింద 47 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు

దీన్ని ఏటా కొనసాగిస్తామని మంత్రి చెప్పారు. ట్రాక్టర్లకు దమ్ముచక్రాలు బిగించుకుని తిరగడం వల్ల రహదారులు దెబ్బతింటున్నాయని, దీనిపై రవాణాశాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీచేస్తామని మంత్రి మండిపల్లి పేర్కొన్నారు. ఆర్టీసీకి 2,700 కొత్త బస్సులు సమకూర్చనున్నట్లు వివరించారు. పీఎం ఈ-బస్ సేవ ద్వారా రాష్ట్రానికి 750 కొత్త బస్సులు రానున్నాయన్నారు. 9 ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్‌ట్రాక్‌లు పనిచేస్తున్నాయని.. సీఎస్ఆర్ కింద మారుతీ సుజుకి మరో 5 ఏర్పాటు చేయనుందని వివరించారు. 18 జిల్లాల్లో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు పనిచేస్తున్నాయని, మిగిలిన జిల్లాల్లో త్వరలో ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు.

**ఛార్జీలు పెంచలేదు**
స్త్రీశక్తి పథకాన్ని మహిళలు బాగా ఉపయోగించుకుంటున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు చెప్పారు. ఈ పథకానికి బడ్జెట్‌లోనూ నిధులు భారీగా ఇస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పల్లెవెలుగు బస్సులు తగ్గించిందని, వాటిని పెంచాలని కోరారు. ఇంద్ర బస్సుల స్థానంలో కొత్తవి తీసుకోవాలని ఈశ్వరరావు కోరారు.

**ఆర్టీసీ ఉద్యోగులకు పింఛను రూ.వెయ్యే**
ఆర్టీసీలో రిటైరైన ఉద్యోగులకు రూ.వెయ్యి పింఛనే వస్తోందని, ప్రభుత్వం సామాజిక పింఛన్ల కింద రూ.4వేల చొప్పున ఇస్తోందని, ఆర్టీసీ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా కోరారు. వాహనాల ఫిట్‌నెస్‌కు ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు జిల్లాకొకటే ఉండగా, నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటుచేయాలని కోరారు.

### కల్తీ నెయ్యిపై చర్చకు వైకాపాకి భయమెందుకు? పయ్యావుల

శాసనభలో ప్రతిపక్షం లేకపోయినా బీఏసీలో లేవనెత్తిన అంశాలపై చర్చించాం. తిరుమల లడ్డూ అంశంపై వాస్తవాలు ప్రజలకు చెప్పాలనేది మా ఉద్దేశం. లడ్డూ అంశంపై స్వల్పకాలిక చర్చకు అవకాశం ఇవ్వాలని ధూళిపాళ్ల లేఖ రాశారు. ప్రతిపక్షం లేకపోయినా సంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తున్నాం. తిరుమల లడ్డూ అంశంపై వైకాపా ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. వైకాపా సభ్యులకు అల్లరి కావాలి..అందుకే సభలో చర్చ జరగలేదని దుష్ప్రచారం చేస్తున్నారు" అని మీడియా పాయింట్ వద్ద మంత్రి పయ్యావుల తెలిపారు.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో గజదొంగని కదా పట్టుకోవాల్సింది..?

తిరుమలలో, వారి ఇంట్లో ఆమె ఎప్పుడూ పూజలు చేస్తుంటారు' అని బొత్స తెలిపారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ దినేష్‌కుమార్ సీఎంను కలవడంగురించి విలేకరులు ప్రస్తావించగా... 'మర్యాదపూర్వకంగా ఆయన సీఎంను కలిసి ఉంటారు. ప్రభుత్వ ఇంట్రస్ట్ ఏంటనేది సీఎం ఆయనకు చెప్పి ఉంటారు' అని బొత్స వ్యాఖ్యానించారు.

## కూటమి ప్రభుత్వంలో దేవాలయాలకు 150 శాతం పెరిగిన భక్తుల రద్దీ

గ్రాంట్ల అభ్యర్థనపై చర్చ అనంతరం మాట్లాడారు. 'శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 5వేల భజన మందిరాలకు శ్రీకారం చుట్టాం. 66 నియోజకవర్గాల్లో రూ.113.25 కోట్లతో 679 మందిరాలు నిర్మించాం. టిడ్కో కాలనీల్లో ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆలయాలు నిర్మిస్తాం' అని వివరించారు. గోదావరి పుష్కరాలను మహా కుంభమేళాకు మించి నిర్వహించేలా ప్రతిపాదనలు రూపొందించామని, వీటికి అదనపు నిధులు కేటాయించాలని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి నిధులు కోరాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సూచించారు. రాజమహేంద్రవరంలో ఉమామార్కండేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని, పట్టిసీమ దేవస్థానానికి ఫుట్‌బ్రిడ్జి నిర్మించాలని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి కోరారు. దళితవాడల్లో భజన మందిరాలను కల్యాణ మండపాలకు ఉపయోగించుకునేలా నిర్మించాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచించారు.

## 102కు చేరిన అతిసార బాధితులు

ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నాయి. బుధవారం నాటికి 85 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా మిగిలిన వారు డిశ్చార్జి అయ్యారు.

**మరో 24 గంటల్లో సాధారణ స్థితి: మంత్రి**
పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ స్థానిక ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్‌లతో కలిసి అతిసారం ప్రబలిన ప్రాంతాలను పరిశీలించారు. కంద్రవీధిలో మృతిచెందిన సురేష్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుమార్తెకు ప్రభుత్వోద్యోగం ఇప్పించి, ఆదుకోవాలని స్థానికులు కోరారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి పరామర్శించారు. నగరపాలక కార్యాలయంలో అధికారులతో సమీక్ష అనంతరం విలేకర్లతో మాట్లాడారు. 'శ్రీకాకుళంలో అతిసారాన్ని మరో 24 గంటల్లో అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నాం. 99 శాతం తాగునీటి కలుషితం, ఆహారకల్తీ వల్లే వ్యాధి వచ్చి ఉండొచ్చు. శ్రీకాకుళం నగర మురుగునీటి వ్యవస్థ ఆధునికీకరణకు రూ.10 కోట్లు మంజూరుచేస్తున్నాం. మరో రూ.60 కోట్లతో శాశ్వతమైన సంపులు, పైపులైన్లు రిజర్వాయర్, ప్లాట్‌ఫాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం' అని మంత్రి నారాయణ వివరించారు.

## చిన్నారి పునర్వ్యక చికిత్స బాధ్యత నాదే


ఆరోగ్యవంతురాలయ్యేందుకు అవసరమయ్యే అన్ని చర్యలూ తీసుకోవాల్సిందిగా తన సిబ్బందిని ఆదేశించారు. పాప పరిస్థితిని వివరిస్తూ ఆమె తల్లిదండ్రులు ఎక్స్ వేదికగా నారా లోకేశ్‌కు చేసిన విజ్ఞప్తిపై ఆయన ఈ మేరకు స్పందించారు.

## ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

ఒకరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మరొకరికి డయాలసిస్ చేస్తున్నామ'ని అధికారులు సీఎంకు వివరించారు. వారిద్దరికి మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. తాగునీటి సరఫరాను పైపులైన్ ద్వారా ఆపేసి, ప్రత్యామ్నాయ మార్గాల్లో అందిస్తున్నట్లు అధికారులు చెప్పారు. రాజమహేంద్రవరం పాల కల్తీ ఘటనలో అస్వస్థతకు గురైన వారికి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణతో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాల నమూనాలు పరీక్షలకు పంపామని, ఫలితాలు రావాల్సి ఉందని చెప్పారు. రెండుచోట్లా అప్రమత్తంగా ఉన్నామని అధికారులు తెలిపారు.

## బద్వేల్‌లో తెలంగాణ తొలి శాసనసభాపతి మధుసూదనాచారి, ఏసిపి కిరణ్ కుమార్‌కు పలువురు ఘన సన్మానం
















**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 26)**
జగద్గురు మధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ సహాయ కమిషన్ ఆఫ్ పోలీస్ ఆర్థిక నేరాలు విభాగం బ్రహ్మశ్రీ కె,యం, కిరణ్ కుమార్ లు బుధవారం రాత్రి బద్వేల్ కి చేరుకున్నారు, వారికి శివ టెక్స్ టైల్స్ యజమాని తులసి వెంకట శివ నారాయణ,జక్క సుబ్రహ్మణ్యం గజమాల, పట్టు శాలువాలతో సత్కరించి ఆహ్వానం పలికారు. బద్వేల్ పట్టణానికి చేరుకున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎసిపి కిరణ్ కుమార్‌లను పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులు, నాయకులు, పాల్గొని వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు శంకర్‌రెడ్డి గెస్ట్ హౌస్‌కు చేరుకొని ఇరువురిని ప్రేమ అప్యాయతగా పలకరిస్తూ వారికి శాలువాలు కప్పి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ఉదయం అక్కడి నుండి బయలుదేరి బ్రహ్మం గారి మఠంలో ప్రాంగణంలో జరిగిన నూతన మఠాధిపతి పట్టాభిషేకంలో పాల్గొన్నారు. బద్వేల్‌కి చేరుకున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఏసిపి కిరణ్ కుమార్‌తో పాటు తెలంగాణ స్టేట్ బిజెయంసి ప్రెసిడెంట్ ఎన్‌వివి డాక్టర్ నాగార్జున, రేనౌనెడ్ రైటర్ జెవి కుమార్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ హేమ సుందర్, సీఐ కెవి రాజేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంగాధర్‌రెడ్డితో పాటు పలువురిని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

**మాజీ స్పీకర్, ఏసిపికి ఘన సన్మానం**
బద్వేల్ పట్టణం నుంచి బ్రహ్మంగారిమఠంకు శంకర్ రెడ్డి గెస్ట్ హౌస్ నుంచి ప్రత్యేక వాహనాలలో బయలుదేరిన తెలంగాణ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎసిపి కిరణ్ కుమార్‌తో పాటు పలువురికి మార్గమధ్యలో వార్త జర్నలిస్ట్ వల్లంకొండు వెంకటరమణ సతీమణి ధనలక్ష్మి కుమారుడు వెంకట రాఘవేంద్ర కుటుంబ సభ్యులు వారి స్వగృహానికి ఆహ్వానించి పలువురికి శాలవా, పూల మాలలతో ఘనంగా సత్కరించి వారికి ప్రత్యేక బాణాసంచా కాల్చి ఆహ్వానం పలికారు. అనంతరం స్పీకర్ మధుసూదనా చారి మాట్లాడుతూ బద్వేల్ పట్టణానికి తాము ఎప్పుడు వచ్చిన ఈ ప్రాంత ప్రజలందరూ ప్రేమ ఆప్యాయతగా పలకరిస్తూ అదర అభిమానాలు చాటుకోవడం తమకు ఎంతో సంతోషకరమన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఏ అవసరం వచ్చిన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారు తెలియజేశారు. అలాగే ఏసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో తులసి వెంకట శివ నారాయణ తాము ఈ ప్రాంతానికి ఎప్పుడు వచ్చిన మమ్మల్ని ఆహ్వానించి వారి అభిమానాన్ని చాటుకోవడం అభినందనీయమన్నారు. బద్వేల్ ప్రాంత ప్రజలను తాము ఎప్పుడు మర్చిపోలేము అని ఈ ప్రాంత ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్‌రెడ్డి, వాకమల నారాయణరెడ్డి, జక్కా సుబ్రహ్మణ్యం, నిఖిల్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కెవి సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్ బాబు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్, సివి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, బండారు సురేష్ బాబు, మెంటా నాగేంద్ర, పత్తి హరీష్, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, యాదాళ్ల కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజా, పబ్బతి సత్యనారాయణ, ప్రైవేట్ సర్వే మాడపూర్ పెంచలయ్య, మాలేపాటి సుధాకర్, ఖాదర్ వలితో పాటు పలువురు పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

27.02.26    శుక్రవారం


# ప్రతి అధికారి క్వాలిటితో క్లారిటీగా పనిచేయాలి

### ఒక నెల తర్వాత నిజాంపట్నం మండలం టాప్ 3 లో ఉండాలి
### నిర్దేశించిన లక్ష్యాలు నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలి
### మండల స్థాయి  అధికారులు సమన్వయంతో  పోటీ తత్వంతో పనిచేయాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 26)**

మండల స్థాయి అధికారులు అందరు పనిచేయాలి,పని చేయని అధికారుల తో నేను పనిచేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. నిజాంపట్నం మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులకు నైపుణ్యాలు మెరుగు పరిచే ప్రత్యేక శిక్షణ (వర్కుషాప్) కార్యక్రమాన్ని బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ నందు మండల ప్రత్యేక అధికారి, తహాశీల్దార్, యంపిడిఓలతో కలసి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం  నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు అందరు పనిచేయాలి, పని చేయని అధికారులతో నేను పనిచేయించడం జరుగుతుందని, ప్రతి అధికారి క్వాలిటితో క్లారిటీగా పనిచేయాలన్నారు.ప్రతి అధికారి పని చేసే సమయంలో, పని దినాలలోనే బాగా పని చేయించడం జరుగుతుందన్నారు. వెనుకబడానికి గల  కారణాలు, నెగటివ్ ఉందంటే ఎందుకు నెగటివ్ ఉందని పరిశీలించుకోని ఒక ప్రణాళిక తయ్యారు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బంగారు కుటుంబాలు పూర్తి చేయాలి. పాఠశాలలో మరుగుదొడ్లు (యాదవ పాలెం) ఎందుకు లేదు, స్వచ్ఛ భారత్ క్రింద  మంజూరు చేయాలని గ్రామీణ నీటి సరాఫరా శాఖ ఏ ఈని  ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ర్యాంపు, మరుగుదొడ్లు ఉండాలన్నారు. మండలంలో కమ్యూనిటీ భవనాలు 45 చేయాల్సి ఉంది 10 పూర్తి చేశారని మిగిలినవి కూడా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏ ఈల ను ఆదేశించారు. మీ కు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి కూలీలకు వందరోజులు పని దినాలు కల్పించాలని ఏపిఓను ఆదేశించారు. అనవసరమైన వాట్సాప్ గ్రూప్‌ల నుండి అధికారులు వెంటనే లెఫ్ట్ అవ్వాలని, జిల్లా యంత్రాంగం కు సంబంధించి వచ్చే సమాచారం ఉన్న గ్రూప్ లో నే అధికారులు ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారి, తహాశీల్దార్, ఎంపిడిఓ  క్రింది స్థాయి సిబ్బందికి పని చెప్పాలి, వారి చేత పని చేయించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గారు మండల పర్యటన కు వచ్చినపుడు మండల స్థాయి అధికారులు వచ్చి మండలంలో ఉన్న సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఒక నెల తర్వాత నిజాంపట్నం మండలం అన్ని విభాగాలలో టాప్ 3లో ఉండాలని అందుకు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీ తత్వంతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పరిధిలో అన్ని విభాగాలలో ప్రజా సానుకూలతలో వంద శాతం సాధించాలని, మండల ప్రత్యేక అధికారి, తహాశీల్దార్, యంపిడిఓ మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారి మండల స్థాయి అధికారులతో వర్క్ షాప్ నిర్వహించాలని, మండల స్థాయి అధికారుల అందరిని వాట్సాఅప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారిని ఆదేశించారు. ప్రత్యేక అధికారి, తహాశీల్దార్, ఎంపిడిఓ ఇచ్చే చూచనలు మండల స్థాయి అధికారులు తప్పకుండా  పాటించాలన్నారు. గతం లో ఎప్పుడైనా మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఒక్క చోట సమావేశం (తరువాయి 4లో...)

# జాబ్ మేళాలో 290 కి ఉద్యోగాలు

### జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి మాధవి






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 26)**

నగరం మండలంలో నిర్వహించిన జాబ్ మేళాలో 22 కంపెనీలు పాల్గొనగా 665 మంది హాజరుకాగా వారిలో 290 మంది కంపెనీలకు ఎంపిక  అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి మాధవి తెలియజేశారు. గురువారం నగరంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణం మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన హెటిరో లాబ్స్, జెయింట్ క్లౌడ్ టెక్నాలజీస్, జోయాలుకాస్, గోదావరి ఆంధ్ర ప్రైవేట్ లిమిటెడ్, ఎయిర్టెల్ ,మాస్టర్ మైండ్స్, టాటా ఎలెక్ట్రానిక్ మొదలైన 22 కంపెనీల ప్రతినిధులు హాజరవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇదేవిధంగా ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ముందు ఉంటుందని గతంలో ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి భవిష్యతకు ఒక భరోసా కల్పించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ జాబ్ మేళాకు, హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లాలో నిరుద్యోగం లేకుండా చేసే విధంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా మరిన్ని ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పిచాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజారావు, డిస్టిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి యం మాధవి, యంగ్ ప్రొఫెషనల్ హారిక, కళాశాల సిబ్బంది, నైపుణ్యాభి వృద్ధి సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు వేస్తున్నారు... మట్టి తీయడం మరుస్తున్నారు

### రహదారుల అంచుల్లో మట్టి కుప్పలతో రోడ్డు ఛిద్రం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)**

లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మతులు చేస్తున్న అధికారులను ఆక్రమణలు వెక్కిరిస్తున్నాయి. రహదారులు, భవనముల శాఖకు చెందిన ప్రధాన రహదారుల అంచులలో మట్టిని తొలగించకపోవడంతో నీరంతా రోడ్డు మీద పారుతూ మరమ్మతులు చేసిన కొద్ది రోజులకే అవి పూర్తిగా దెబ్బతింటున్నాయి. పొదిలి పట్టణంలో పలు దఫాలుగా మరమ్మత్తులు చేసినా మురుగు కాలువలు లేకపోవడం, చిన్నపాటి వర్షానికి సైతం నిరంతరం రోడ్ల మీదనే నీరు ప్రవహిస్తూ ఉండడంతో లక్షల రూపాయలతో చేసిన మరమ్మత్తులు వృధా అవుతున్నాయి. (తరువాయి 4లో...)

# సీఎం అనుమతితో త్వరలోనే విద్యుత్ శాఖలో నియామకాలు



### ఆర్టీఎస్ఎస్ పనులతో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా
### సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ
### తుపానులను తట్టుకునేలా విశాఖలో అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థ
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 26)**

విద్యుత్ శాఖలో సిబ్బంది కొరతను భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతితో త్వరలోనే నియామక ప్రక్రియ చేపడతామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం మండలిలో సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సమాధానం చెప్పారు. క్షేత్ర స్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సిబ్బంది అవసరం ఉందని మంత్రి తెలిపారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా, రీస్టోరేషన్ పనుల కోసం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వంటి వివిధ పద్ధతుల ద్వారా నియామకమైన 18,000 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రెగ్యులర్ మెయింటినెన్స్, విద్యుత్ అంతరాయాలు తగ్గించడంతో పాటు ఓల్టేజ్ స్టెబిలిటీని పెంచడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో విద్యుత్ శాఖ ముందుకు వెళ్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న 5,580 మంది సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లకు శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించేకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లు విద్యుత్ శాఖకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే 77 శాతం పైగా ఖాళీలు భర్తీ అయ్యే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అదే విధంగా ఏఈల నియామక ప్రక్రియ కూడా త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. లైన్ మెన్ ల నియామకం పైనా ప్రభుత్వం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సభ్యులకు వివరించారు. అదే విధంగా క్షేత్ర స్థాయి విద్యుత్ అవసరాలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అందుబాటులో ఉన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించుకుంటున్నామన్నారు. (తరువాయి 4లో...)

# ప్రతి అధికారి క్వాలిటీతో క్లారిటీగా పనిచేయాలి



నిర్వహించారా, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. గ్రామ సచివాలయ సేవాలు, స్కూల్ ఎడ్యుకేషన్ సేవలలోను, దిండి సచివాలయ పరిధిలో సచివాలయ సేవలలో నిజాంపట్నం మండలం చివరలో ఉండటానికి గల కారణాలను ఏమిటని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖ డిడి శ్రీనివాస్ నాయక్, నిజాంపట్నం మండలం తహసిల్దార్ యం శ్రీనివాసరావు, ఎంపీడీఓ నాగలక్ష్మి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటిరీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 26)

ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు సి. హెచ్. మంజుల డిమాండ్ చేశారు. 44రకాల తమ డిమాండ్లను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ గత ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తే, ప్రస్తుత కూటమీ ప్రభుత్వం కూడా అదే ధోరణితో ఉందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని సవరించి సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మార్చి 10 వ తేదీ డిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద 250 మంది ఏపీటీఎఫ్ కార్యకర్తలతో నిరసన చేపట్టనున్నట్లు మంజుల వెల్లడించారు. ధర్నాలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శేషారావు, రాష్ట్ర కౌన్సిలర్లు డి. శ్రీనివాసులు, రమేష్, బసిరున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న పాపకు అండగా శ్రీ మహర్షి ఫౌండేషన్

## రూ.20 వేల ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 26)



యర్రగొండపాలెం పట్టణంలో టైలర్‌గా వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న మండ్ల నారాయణ కుమార్తెకు మెదడు క్యాన్సర్ కావడంతో పాప చికిత్స ఖర్చుల నిమిత్తం శ్రీ మహర్షి ఫౌండేషన్ తరఫున వారికి అండగా నిలిచి రూ.20 వేల నగదు గల చెక్కును హాస్పిటల్ నందు లక్ష్మీ దేవి నారాయణ దంపతులకు అందించారు. అలాగే మంచి మనసుతో దాతలు కూడా ముందుకు వచ్చి పాప చికిత్స ఖర్చులకు సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ మహర్షి ఫౌండేషన్ సభ్యులు మండ్ల వెంకట సుబయ్య, శ్రీను పాల్గొన్నారు మండ్ల వెంకట పూర్ణిమా త్వరగా కోలుకుని పాఠశాలకు వెళ్లాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో ప్రభుత్వ ఆదేశములు అమలు చేయండి

## వీరభద్రాచారి, సర్పంచుల సంఘం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 26)



పంచాయితీలలో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు తో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెంబర్ 3122856/సీపీఆర్ ఆర్‌డీ/హెచ్1/2026-20.2.2026ను తక్షణమే అమలు చేసే విధంగా ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపీడీవో, కార్యదర్శులను ఆదేశించాల్సిందిగా జిల్లా పంచాయితీ అధికారిని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి వీరభద్రాచారి కోరారు. ఒక నెలలో ముగుస్తున్న సర్పంచుల పదవీకాలంను దృష్టిలో ఉంచుకొని విడుదల అయిన గౌరవ వేతనం బకాయిలు కూడా సర్పంచులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ , బీసీ, మహిళా సర్పంచులు అధికారుల నిర్లక్ష్యానికి గురవుతున్నారని, తక్షణ చర్యలు ద్వారా వారి బకాయిలు చెల్లించాలన్నారు. జిల్లా పంచాయితీ అధికారి ఎం వెంకటేశ్వరరావు స్పందిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బిల్లులు చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వీరభద్రాచారి తెలిపారు.

# రోడ్డు వేస్తున్నారు... మట్టి తీయడం మరుస్తున్నారు

అధికారులు, కాంట్రాక్టర్లు ఈ పేరుతో మమ అనిపించి బిల్లులు చేసుకుంటున్నారు తప్ప వారు వేసిన రోడ్లను సంరక్షించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 సంక్రాంతి నాటికి రాష్ట్రంలో మంచి రహదారులు ఉంటాయని చంద్రబాబు చెప్పినా నేటికీ అవి పూర్తి కాకపోగా తాజాగా మరమ్మత్తులు చేస్తూ గతుకుల రోడ్డుకు అతుకులు వేస్తున్నారు. అయితే ఈ రహదారుల అంచుల్లో దుకాణదారులు ఆక్రమించి పోసిన మట్టిని తొలగించకపోవడంతో వేసిన రోడ్లు ఎన్నాళ్ళు ఉంటాయో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సీఎం అనుమతితో త్వరలోనే విద్యుత్ శాఖలో నియామకాలు

రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు....

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయం విద్యుత్ సరఫరా చేయడం కోసం రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఫీడర్ లెవల్ బైఫర్కేషన్ ద్వారా అగ్రికల్చర్ ఫీడర్లను వేరు చేస్తున్నామని చెప్పారు. దీని ద్వారా గ్రామాల్లో ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏప్రిల్ నాటికి 100 శాతం పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా విశాఖపట్నం వంటి తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నష్టం కలుగకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. తుపానులు, వరదలు వచ్చినప్పుడు విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రాంతాలు, డిస్కంలతో సంబంధం లేకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలు వరద ప్రభావానికి గురైనప్పుడు ఉద్యోగులందరూ రాత్రి, పగలూ కష్టపడి 24 గంటల్లోనే ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ పునరుద్ధరణ చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.


# జంటను కలిపిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 26)

విడిపోయి అంతటి సమస్యలు లేకపోయినా చిన్న చిన్న కారణాలు దృశ్య కుటుంబమును చిన్నాభిన్నం చేసుకుంటున్న ఒక జంట, భర్త జిల్లా న్యాయ సేవ అధికార సంస్థని సంప్రదించి తన యొక్క సమస్యను అర్జీ రూపంలో న్యాయమూర్తికి తెలియజేయగా న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ ప్రతివాదికి నోటీసులు పంపించి వారిని పిలిపించి భార్యాభర్తలు ఇరువురికి మధ్యవర్తిత్వం అనే ప్రక్రియ ద్వారా వారికి ఉన్న కుటుంబ సమస్యలను దూరం చేసి భార్యాభర్తలు ఇరువురిని కలిపారు. ఈ సందర్భంగా మీడియేషన్ కు సహకరించిన న్యాయవాది దేవ కుమారికి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ఆ జంట వారి యొక్క కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు కుటుంబాలను రోడ్డుమీద తీసుకురావద్దని పిల్లలను అనాథలు చేయవద్దని అన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన చిట్యాల వెంగల్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 26)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటావాని పల్లి గ్రామం దగ్గర వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు శంఖు స్థాపన చేయడానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగల్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిట్యాల వెంగల్ రెడ్డి తమ గ్రామం నుండి టిడిపి పార్టీ తరపున రెండుసార్లు ఎంపీటీసీగా గెలుపొందాన్ని పార్టీ పరంగా యర్రగొండపాలెం నియోజవర్గ రైతు అధ్యక్షులుగా ఎన్నికయ్యానని ప్రస్తుతం యర్రగొండపాలెం మండల టిడిపి అధ్యక్షులుగా కొనసాగుతున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు తెలియజేశారు. తనకు ఈ అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి మాట్లాడించి నందుకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనకు యువత ముందుకు రావాలి

(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఫిబ్రవరి 26)



బద్వేలు పట్టణంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి పోరాడాలని డివైఎఫ్ఐ పిలుపునిచ్చింది. గురువారం స్థానిక నాగభూషణం డిగ్రీ , పీజీ కళాశాలలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, డాక్టర్ సుమన్ కోట మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకూడదని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసై విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముకైన యువత మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మత్తుకు అలవాటు పడిన వారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జైలు శిక్షలు అనుభవిస్తూ కుటుంబాలకు భారమవుతున్నారని తెలిపారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి బండి జకరయ్య, జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు మాట్లాడుతూ "డ్రగ్స్ అంతం -- డివైఎఫ్ఐ పంతం" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరులో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడిన డివైఎఫ్ఐ నాయకుడు పెంచలయ్య హత్యను ఖండిస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేక పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్, రూరల్ నాయకులు ముడమాల ఓబుల్ రెడ్డి, ఉప్పులూరు బాల గురయ్య, పట్టణ నాయకులు సుధాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల్లో కంభం మండలం బెస్ట్





**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 26)**
మండలంలో విద్యా ప్రమాణాలు అద్భుతంగా ఉన్నాయని అడిషనల్ డైరెక్టర్ ఎ సుబ్బారెడ్డి కితాబిచ్చారు. గురువారం జిఎఫ్ఎల్ఎన్ సమీక్షలో భాగంగా మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో గూగుల్ మీట్ ద్వారా ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల భాషా నైపుణ్యాలు,గణిత సామర్థ్యాలపై ఆరా తీశారు. స్పష్టమైన ఉచ్చారణ, స్థాయిని మించి విద్యా సామర్థ్యాలు చూపిన చిన్నారులపై ప్రశంశల జల్లు కురిపించారు. కంభం ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థిని సంహిత 1వ తరగతిలోనే ఇరవై ఎక్కాలు నేర్చుకోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎర్రబాలెం ఏపి పాఠశాల 3వ తరగతి విద్యార్థిని శ్రీలక్ష్మి ఆంగ్ల భాషను అనర్గళంగా చదవడంతో సదరు తరగతి ఉపాధ్యాయుడు మనోహరరెడ్డిని, విద్యార్థిని శ్రీలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ కి సిద్ధం కావాలన్న విద్యార్థిని శ్రీలక్ష్మి లక్ష్యాన్ని విని అవాక్కయ్యారు. ఎంఆర్ జంగంగుంట్ల ప్రాథమిక పాఠశాల 3వ తరగతి విద్యార్థిని పుష్ప ప్రియదర్శిని విద్యా సామర్థ్యాలను, మాటతీరును మరీమరీ మెచ్చుకున్నారు. హజరత్ గూడెం పాఠశాల 4వ తరగతి విద్యార్థులు షేక్ ఆహిల్, షేక్ తాహెర్ ఆంగ్లం, గణితంలో అమోఘమైన ప్రతిభను చూపారంటూ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిఎఫ్ఎల్ఎన్ సమీక్షలో భాగంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందించాలని మండల విద్యాశాఖ అధికారులకు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులకు సూచించగా, ఆయా పాఠశాలల విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందించి, అభినందించారు.

## కొత్త జిల్లా పరిపాలన పై దృష్టి పెట్టిన జేసి

**పుల్లలచెరువు తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు**





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 26)**
మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన పులి శ్రీనివాసులు గురువారం పుల్లలచెరువు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా పరిధిలో పరిపాలన వ్యవస్థ సక్రమంగా నడుస్తుందా లేదా అన్న దానిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ హాజరు రిజిస్టర్లు, ఫైళ్ల నిర్వహణ, పెండింగ్ దరఖాస్తులు, భూ సంబంధిత రికార్డులు, ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులను సమీక్షించారు. ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యం కాకుండా పారదర్శకంగా అందించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సేవలు, పాస్‌బుక్స్, ఆదాయ ధృవపత్రాలు, నివాస ధృవపత్రాల జారీ ప్రక్రియలో నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి అభ్యర్థిని సమయానికి స్పందిస్తూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల అలక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన జిల్లా ఏర్పాటుతో ప్రజలకు పరిపాలన సేవలు మరింత దగ్గరయ్యాయని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## శానిటేషన్ సిబ్బందికి దోమల నివారించే స్ప్రే మిషన్‌ను బహూకరించిన డివిజన్ అధ్యక్షులు ఇందుర్తి మారుతిరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 26)**
ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు నగర అభివృద్ధి ఆలోచనలో భాగంగా 19వ డివిజన్ టిడిపి డివిజన్ అధ్యక్షులు ఇందుర్తి మారుతిరావు ఆధ్వర్యంలో దోమలు నివారించేందుకు తమ వంతు భాగంగా మున్సిపాలిటీ శానిటేషన్ డిపార్ట్మెంట్ వారికి స్ప్రే మిషన్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ దోమలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడకూడదు అని వాటిని నివారించేందుకు స్ప్రే మిషన్ ను అందించడం జరిగిందని మారుతి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాల సంజీవ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## శక్తి యాప్ పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఫిబ్రవరి 26)**
శక్తి యాప్ అత్యవసర సమయంలో మహిళలు తక్షణ సహాయం పొందేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వేటపాలెం ఎస్ఐ పి జనార్ధన్ అన్నారు. గురువారం వేటపాలెం మండలం వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని అధ్యక్షతన ఎస్ఐ పి జనార్ధన్ సహకారంతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం కె సుబ్బారావు విద్యార్థులకు శక్తి యాప్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె సుబ్బారావు మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలను అరికట్టడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పిస్తూ, ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాల దృష్ట్యా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వచ్చే అపరిచిత లింక్ లను క్లిక్ చేయవద్దని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే, ఆ సమస్యను బట్టి వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లు 112, 181, 1091, 1098, 1972లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో) గురించి కూడా వివరించారు. శక్తి టీం, డి అడిక్షన్ సెంటర్ నిర్వాహకుల తో కలిసి విద్యార్థులు గంజాయి వద్దు బ్రో అనే స్కిట్‌ను ప్రదర్శింపగా ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, చిన్నగంజాం డి అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ నాగూర్ భాషా, సిహెచ్ రంగనాయకులు, కోటేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమ్మెకు సిద్ధపడుతున్న నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)**
గత మూడు నెలలకు పైగా జీతాలు లేకపోవడంతో సమ్మెకు సిద్ధపడుతున్న నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పొదిలి నగర పంచాయతీలో అత్యంత కీలకమైన పారిశుద్ధ విభాగాల్లో పని చేస్తున్న సుమారు 50 మంది కార్మికులకు గత మూడు నెలలకు పైగా జీతాలు లేకపోవడంతో వారు ఎట్టకేలకు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఈ మధ్యకాలంలో అతి కీలకమైన అందరికీ అతి ముఖ్యమైన క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, మహాశివరాత్రి పర్వదినాల సందర్భంగా కూడా పారిశుద్ధ కార్మికుల అప్పు చేసి కూడా పప్పుకూడు తినలేని దుస్థితిలో ఉన్నారు. నెలవారి జీతాలు రాకపోగా ఈ పండుగల సందర్భాల్లో కూడా అదనంగా పారిశుద్ధ్య విధి నిర్వహణలో భాగంగా పనులు చేస్తూ నగర పౌరుల ఆరోగ్య సంరక్షణ కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. ఇంత చేస్తున్న నగర పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించేందుకు తగిన నిధులు లేవని మున్సిపల్ యంత్రాంగం చేతులెత్తేసింది. కేవలం ఒక నెలకి మాత్రమే జీతాలు ఇస్తామని చెప్పినా, పారిశుద్ధ్య కార్మికులు తమ కుటుంబాలు జరగడం కోసం ఈ మూడు నెలల కాలంలో చేసిన అప్పుల కుప్ప వారిని భయపెడుతోంది. ఈ పరిస్థితుల్లో తమకు నాలుగు లేదా కనీసం మూడు నెలల జీతాలు అయినా చెల్లించాలని కోరిన కోట్లాది రూపాయల పన్నులు వసూలు కావడం లేదని చెబుతున్నారు. ఈ క్రమంలో అప్పుల బాధలు తట్టుకోలేని కార్మికులు నగర పంచాయతీ జీతాలు చెల్లించినందుకు నిరసనగా సమ్మె బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నగర పంచాయతీ ఇంచార్జి కమిషనర్, మేనేజర్ షేక్షావలికి నోటీసులు ఇచ్చిన వారు మరో రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థాయి సమ్మెకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు కోట్లాది రూపాయల ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిలు చెల్లించని నగర పంచాయతీ ప్రజలు, రాజకీయ ప్రముఖులు, ప్రముఖ విద్యా సంస్థలు, వ్యాపార వాణిజ్య కూడళ్ళ నిర్వాహకులు తాము బకాయి పడిన పన్నులు చెల్లించడంలో మీనమేషాలు లెక్కిస్తుండడంతో మొత్తంగా నగర పంచాయతీ ప్రజలకు పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో పరిస్థితి మరింత దిగజారనుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లా కోర్టు భవన సముదాయంకు ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 26)**
జిల్లా కేంద్రం లో జిల్లా కోర్టు భవనాల సముదాయం నిర్మాణానికి సంబంధించి అవసరమైన ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు భవనాల సముదాయ కు సంబంధించి నిర్మాణము కోసం జిల్లా కేంద్రంలోని ఎస్టేట్, జమ్ములపాలెం గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ఆర్డీఓ,తహాశీల్దార్ లతో కలసి గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ పి గ్లోరియా, తహాశీల్దార్ షేక్ సలీమా, మండల సర్వేయర్, విఆర్ఓ, ఏ ఆర్ఏలు ఉన్నారు.



## బద్వేల్‌లో పాల కేంద్రాల పై ఆకస్మిక తనిఖీలు



**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఫిబ్రవరి 26)**
బద్వేల్ పురపాలక సంఘ పరిధిలో కొనసాగుతున్న పాల కేంద్రాలపై మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగదారులకు నాణ్యమైన పాలు అందేలా పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎకో మిల్క్ అనలైజర్ మీటర్ ద్వారా పాల్లోని ఫ్యాట్, డెన్సిటీ, కలిపిన నీటి శాతం తదితర అంశాలను పరీక్షించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మంచి సేవలు అందిస్తున్న ఒక పాల కేంద్ర యజమాని లక్ష్మయ్యను కమిషనర్ అభినందించి సన్మానించారు. అదే సమయంలో సిద్ధవటం రోడ్డులోని కొన్ని ప్రాంతాల్లో పాలలో నీరు కలిపినట్లు గుర్తించినట్లు తెలిపారు. సంబంధిత వ్యాపారులకు కఠినంగా కౌన్సిలింగ్ ఇచ్చి, వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో6 ఉంచుకుని నాణ్యమైన పాలు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. పాలు పితికే సమయంలో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని కమిషనర్ సూచించారు. చేతులు, పాత్రలు, పాల డ్రమ్‌లు శుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. ఇకపై ప్లాస్టిక్ కవర్లలో పాలు పోయకుండా పర్యావరణహిత మార్గాలను అనుసరిస్తామని పాల వ్యాపారులు హామీ ఇచ్చారు. ఈ చర్యలను వెంటనే అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందేలా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు.

## "ఉల్లాస్-అక్షరాంధ్ర" సమావేశం నిర్వహణ

**100 శాతం అక్షరాస్యత లక్ష్యం**

**మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**




**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 26)**
బద్వేల్ పురపాలక కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమం భాగంగా వాలంటీర్లతో మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ పట్టణంలో 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి అక్షరాస్యత అందించడంతో పాటు 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్య క్రమంలో భాగంగా కమిషనర్ ఉల్లాస్-అక్షరాంధ్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. చదవడం, వ్రాయడం తెలియని పెద్దలను గుర్తించి వారికి ప్రాథమిక విద్య అందించడం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. అక్షరాస్యతపై అవగాహన పెంపొందించే క్రమంలో లబ్ధిదారులకు పెన్‌లు పంపిణీ చేశారు. పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించి బద్వేల్‌ను పూర్తి అక్షరాస్య పట్టణంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ హరినాథ్, సీఎంఎం కళ్యాణ్ బాబు, సీవోలు, ఆర్పీలు, అక్షరాంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# 30% ఐఆర్‌ను అరియర్స్‌తో సహా చెల్లించాలి

## ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 26)

30 శాతం మధ్యంతర భృతిని జూన్ 2024 నుండి ప్రకటించాలని, 12వ పిఆర్సి కమిషన్‌ని నియమించి జూలై 2023 నుండి పి ఆర్ సి వర్తింపజేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. గురువారం కనిగిరి తాలూకా కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి జి రామక్రిష్ణ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, ప్రతి ఆరు నెలలకు మంజూరు చేయవలసిన కరువు భత్యం గాని, ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన సౌలభ్యాలు, సరెండర్ లీవులు ఏవి సకాలంలో చెల్లించడం లేదని తెలియజేశారు. జోన్ సీనియర్ నాయకులు పి మాలకొండయ్య ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ 11వ పిఆర్సి బకాయిలు కూడా ఇంతవరకు చెల్లించలేదని, 12వ పిఆర్సికి సమయం రెండు సంవత్సరాల గడిచిపోయిన ప్రభుత్వము ఇంతవరకు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి జి రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థలో 117 జీవోను రద్దు చేసినట్లుగా చెబుతున్న ప్రభుత్వం అదే విధమైన జీవో 19, 20 లు తీసుకువచ్చి ఒకటో తరగతి నుంచి కూడా 10వ తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్య కొనసాగిస్తున్నారని, ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నా నెల నెల పదోన్నతులు నిలిపివేయడం వలన ఆ ఖాళీలు భర్తీ కావడం లేదని, ఉపాధ్యాయులు యాప్ల అప్లోడింగ్, అసెస్మెంట్ బుక్‌లో పోస్టింగు, అప్లోడింగ్ , 100 రోజుల కార్యక్రమం లాంటి కార్యక్రమాలతో ఉపాధ్యాయులు ఊపిరి సలప లేకపోతున్నారని , వంద రోజులు పాటు పరీక్షలకు సిద్ధం అవ్వడానికి షెడ్యూల్ ఇస్తే 120 రోజుల్లో సిలబస్ ఎలా పూర్తి చేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమానికి కనిగిరి యన్ జి ఓ నాయకులు రమణా రెడ్డి విచ్చేసి సంఘీభావం వ్యక్తంచేశారు. ధర్నా లో పాల్గొన్న పలువురు ఫ్యాపీ నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని , 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే ప్రకటించాలని, కేజీబీవీ లో పనిచేస్తున్న వారికి యం టీ యస్ వర్తింపజేయాలని, కారుణ్య నియామకాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ,50 సంవత్సరాలు నిండిన వారికి డిపార్ట్మెంట్ పరీక్షలకు సంబంధం లేకుండా 24 సంవత్సరాల స్కేల్ మంజూరు చేయాలని, చైల్డ్ కేర్ లీవ్ నిబంధనలోని డిపెండెంట్ అనే క్లాజ్ తొలగించాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, తెలుగు మీడియం కొనసాగించాలని, హెల్త్ కార్డులను సమర్థవంతంగా నిర్వహించాలని, యంటీయస్ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలుగా పెంచాలని, యంఈఓల బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం కనిగిరి మండలం తహసీల్దార్‌కి 44 సమస్యలతో వినతి పత్రం అందచేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో 6 మండలాల నాయకులు కె రామ్మోహన్, షేక్ హుస్సేన్, ఏ హజరత్‌రెడ్డి, డి పున్నమ్మ, సునీతా దేవి, డి మహేశ్వరి, నిర్మల, మీనా, అరుణ, దానమ్మ, భవాని , సయ్యద్ సల్మా, కె సుభాషిణి, తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్, షేక్ హుస్సేన్, మేకల శ్రీనివాసులు, షేక్ ఖాజా మస్తాన్, మచ్చ ప్రసాద్, యన్ రమేష్ బాబు, జి ప్రభాకర్, బివిఎస్ ప్రసాద్, పెన్నా వెంకటేశ్వర్లు, హేమంత్ కుమార్, డి సుబ్బరాయుడు, జి వెంకటేశ్వర్లు, రిటైర్ ఉపాధ్యాయులు జి మల్లికార్జునరాజు, బి శివప్రసాదాచారి, సాల్మన్, సుబ్రహ్మణ్యం, తదితరులతో పాటు దాదాపు 100 మందికి పైగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 26)

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఆ పరీక్షా కేంద్రంలో ప్రతి గదిని ఆయన తనిఖీ చేశారు. మాస్ కాపీయింగ్ వంటివి జరగడానికి వీలులేదన్నారు. ఆ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 322 మందిని కేటాయించగా విద్యార్థుల హాజరుపై కలెక్టర్ ఆరా తీశారు. ముగ్గురు గైర్హాజరైనట్లు కళాశాల ప్రధానాచార్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. పోలీసుల బందోబస్తు, భద్రత ఏర్పాట్లు, వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన సెంట్రల్ నోడల్ ఆఫీసర్ గయాస్ ఉద్దీన్ అహ్మద్








(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 26)

కేంద్ర ప్రభుత్వం అఖిల భారత స్థాయి అధికారులను జాయింట్ సెక్రెటరీ స్థాయి అధికారులను సెంట్రల్ నోడల్ ఆఫీసర్ నియమించింది. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లాకు గయాస్ ఉద్దీన్ అహ్మద్ ఐడిఏఎస్‌ని సెంట్రల్ నోడల్ ఆఫీసర్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించింది.ఇందులో భాగంగా జిల్లాలోని 50 పిఎం శ్రీ పాఠశాలలో పురోగతిని పరిశీలించడానికి గురువారం పీఎం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం కొండేపి నందు పాఠశాలను సందర్శించటమైనది పాఠశాలలోని సదుపాయాలను, పిల్లల యొక్క ముఖ్య ప్రదర్శనను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం ఒంగోలు, సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తో పీఎం శ్రీ స్కూల్ యొక్క పురోగతి మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని సివి రేణుక, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ దాసరి, స్టేట్ ఏఎంఓ సురేష్ కుమార్, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 26)

మండలంలోని చెన్నుపాడు వద్ద పాలేరు నదిపై సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సిపిఎం బృందం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-15 ప్రాంతంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని, అందుకు సుమారు 50 కోట్లు అవసరం అవుతాయని, అవసరం మేరకు నిధులు కేటాయించి తమ ప్రభుత్వం నిర్మిస్తుందని ప్రజలకు హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఆ కాలంలో కొంత నిధులు కేటాయించి కొన్ని పనులు కూడా చేశారని తెలిపారు. కానీ ఆ తర్వాత కాలంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపనందున నిర్మాణ పనులు నిలిచిపోయాయని అన్నారు. కొండెపి నియోజకవర్గంలోని ప్రజలు దాదాపుగా వర్షాధారం మీద ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. మరోవైపు వర్షాలు వరదలు వచ్చినప్పుడు పది, పదిహేను టిఎంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నదని అన్నారు. నీటిని నిలువ చేసి, ప్రాజెక్టుల నిర్మాణానికి పాలకులు తగిన శ్రద్ధ చూపనందున తాగునీరు, సాగునీటి సమస్య నియోజకవర్గంలో నేటికీ కొనసాగుతున్నదని అన్నారు. పదేళ్ల క్రితం 50 కోట్లతో నిర్మాణం పూర్తి చేద్దామనుకున్న ప్రాజెక్టు ఈరోజు 165 కోట్ల అంచనాకు చేరిందని అన్నారు. స్థానిక మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చొరవతో ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర బడ్జెట్లో 25 కోట్లు కేటాయించడం సంతోషకరమని అన్నారు. కేటాయింపులతో పాటు పనులు వెంటనే చేపట్టి ఈ ప్రభుత్వకాలంలోనే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వానికి చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కేజీ మస్తాన్ పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 26)

గుండ్లపల్లి గ్రోత్ సెంటర్ ఎన్ ఆర్ కన్వర్షన్ హాల్ నందు గురువారం సిఎస్‌పురం కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం అర్చకులు కొల్లిపర శ్రీకృష్ణశర్మ కుమార్తె వివాహ వేడుకల్లో ఆకుపాటి వెంకటేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోయిన రాయుడు, వల్లంశెట్టి సుధాకర్, టి మల్యాద్రిరెడ్డి, మన్నేపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# దశబ్దాల కలను నెరవేర్చుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 26)

మండల పరిధిలోని వీర రామాపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించటం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుండి రోడ్డు కోసం ఎంతోమంది అధికారులకు ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలు విన్నవించు కొనినప్పటికి సంవత్సరాల తరబడి తారు రోడ్డు వేయలేదని ఇప్పుడు రోడ్డు మొత్తము సీసీ రోడ్డు వేయటం సంతోషకరమైన విషయమని గ్రామ ప్రజలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సంవత్సరాలనుండి ఎదురు చూస్తున్న కలను సాకారం చేస్తున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి వీర రామాపురం గ్రామ ప్రజలు ఋణపడి ఉంటారని తెలిపారు. వీరరామాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించుట సాగర్ జలాలు రప్పించుట ఇప్పుడు సీసీ రోడ్డు వేయించుట శుభపరిణామమని అసాధ్యమును సుసాధ్యం చేయటం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మాత్రమే సొంతమని, ఆ ఘనత ఆయనకే దక్కుతుందని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్.కె రోబో (రాబర్ట్) తెలిపారు. ఈ రోడ్డు కోసం హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, ఆయనే ఈ రోడ్డు వేయిస్తున్నారని వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉప్పుటూరి శ్రీనివాసులు, నందనవనం తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచికల రామకృష్ణ, సత్యం, వీర రామాపురం బూత్ కన్వీనర్ కొండేపోగు రాబర్ట్, శ్యామల, రామాంజనేయులు, యలవర్తి శ్రీనివాసులు, ఉప్పుటూరి హరిబాబు, పాపబత్తిని వెంకటనారాయణ, కొండేపోగు ఇశ్రాయేలు, కొండేపోగు మోషే, గోనా బాబు, గోనా యేసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆరామ క్షేత్రానికి స్థలం కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలి

### ఎమ్మెల్యే జనార్దన్‌కు వినతి

### ఆరామ క్షేత్ర భవన నిర్మాణంనకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే జనార్దన్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 26)

ఒంగోలు నగరంలో మాదిగలకు ఆరామ క్షేత్ర భవన నిర్మాణమునకు స్థలం కేటాయించి, నూతన భవనాన్ని నిర్మించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో, గురువారం ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుని కలిసి వినతి పత్రాన్ని అందించారు. సొంత ఇల్లు లేని వారు, అద్దె ఇళ్లల్లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగాలు, మరియు రోజువారి పనులు చేసుకొని జీవనం సాగించేవారు మృతి చెందిన సమయాలలో, వారిని అద్దె ఇంటి యజమానులు వారి మృతదేహాన్ని కూడా ఇంటికి రాకుండా అడ్డుకుంటున్నారని, కర్మకాండలు జరిగే వరకు ఇల్లల్లోకి కూడా రాకుండా చేస్తున్నారని, దీనిని మానవతా సమస్యగా గుర్తించాలన్నారు. కనీసం పది రోజులకు పైగా వారు ఎక్కడ ఉండాలో అర్థం కాని పరిస్థితి నెలకొంటుందన్నారు. దీనినీ ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని, ఒంగోలు నగరంలో మాదిగలకు ఆరామ క్షేత్ర భవన నిర్మాణంకు స్థలం కేటాయించి, నూతన భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే జనార్దన్ రావు ని సుజన్ మాదిగ కోరటం జరిగింది. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే జనార్దన్ రావు మాట్లాడుతూ, తప్పకుండా మాదిగలకు ఆరామ క్షేత్ర నిర్మాణముకు స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణంకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దే త్యాగరాజు, కలల దండోరా పత్రిక ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్, తేళ్ల జయరాజ్, బక్కా ఆనంద్, పొగడ్త నారాయణ, మందా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసిన


# పొదిలి మండల టిడిపి నేతలు




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)**

వెలుగొండ ప్రాజెక్టు ఫీడల్ కెనాల్ లైనింగ్ పనులను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం మార్కాపురం జిల్లాకు వచ్చారు. ఈ నేపథ్యంలో వెలుగొండ ప్రాజెక్టు వద్ద లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం హెలికాప్టర్ లో మార్కాపురంలో జరిగే బహిరంగ సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేరుకున్నారు. ఈ క్రమంలో హెలిప్యాడ్ వద్ద పొదిలి మండల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పొదిలి మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, తదితరులు ఉన్నారు.






















On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com